

18న డిఆర్‌సి సమావేశం


ప్రజాశక్తి - కాకినాడ



ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు కలెక్టరేట్‌లో డిఆర్‌సి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన ఎంపి, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. జిల్లాకు సంబంధించిన ఉన్నత స్థాయి అధికారులు సంబంధిత సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.

నవ్య ప్రణాళిక అమలయ్యేనా.?

- ప్రభుత్వ ఆమోదానికి పంపిన 'కుడా'
- విలీన గ్రామాలకు కొరవడిన ప్రణాళికలు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

2040 వరకూ అమలయ్యేలా కాకినాడ నగర అభివృద్ధికి నూతన ప్రణాళికను కుడా అధికారులు సిద్ధం చేశారు. సంబంధిత మాస్టర్ ప్లాన్‌ను ఇటీవల ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు. కాకినాడ నగర పాలక సంస్థ పరిధితో పాటు, చుట్టుపక్కల 29 గ్రామాలను కలుపుతూ 161.80 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రణాళిక అమలవుతుందని అధికారులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే అమృత్ -1 నిధులను వినియోగించాలంటే గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జిఐఎస్) విధానంలో రూపొందించే మాస్టర్ ప్లాన్ తప్పనిసరి. అయితే నగరపాలక సంస్థ దీనిని 2019లోనే రూపొందించి 2030 వరకూ అమలయ్యేలా సిద్ధం చేశారు. ప్రస్తుత నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో మళ్లీ జిఐఎస్ విధానంలో సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. అయితే కొత్త ప్రణాళికల అనుకున్న గడువులోగా అమలయ్యేనా, అమృత్ నిధులను సమయానికి వినియోగించే అవకాశం ఉందా అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి.

పేరు గొప్ప...ఊరు దిబ్బ

గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (గుడా)ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఉండేది. దీనిని 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి ప్రథమ ఛైర్మన్‌గా గన్ని కృష్ణ తన సొంత సొమ్ములు ఖర్చుపెట్టుకుని వాహనం, కార్యాలయం కార్యకలాపాలు నిర్వహించారు. రాజమహేంద్రవరం నుంచి కాకినాడ పరిధి వరకు గుడాను ఏర్పాటు చేయడం సరికాదని, దీని వలన అభివృద్ధి జరిగే అవకాశం ఉండదని పౌర సంఘాలు మొత్తుకున్నాయి. ఆ తర్వాత 2020లో జిల్లాల విభజన నేపథ్యంలో కాకినాడ జిల్లాలో 21 మండలాలు, 7 పట్టణ, స్థానిక సంస్థలు, 350 గ్రామలతో 2,610.06 చదరపు కిలోమీటర్ల పరిధిలో 'కుడా'ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటు రాజమహేంద్రవరం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (రుడా)ను, అమలాపురం అర్బన్ డవలంప్‌మెంట్ అథారిటీ (అముడా)ను ఏర్పాటు చేశారు. అమలాపురం మినహా వీటికి ఛైర్మన్లను కూడా నియమించారు. అయితే కుర్చీలు వేరు చేశారు తప్ప కార్యనిర్వహణలో ప్రత్యేక ప్రతిపత్తి లేదు. కాకినాడ కార్పొరేషన్ సిటీ ప్లానింగ్ విభాగాన్ని వాడుకోవడం తప్ప ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగుల నియామకం లేదు. కుడా పేరుతో ఎడిబి రోడ్డు అచ్చంపేట జంక్షన్లో ఒఎన్‌జిసి సంస్థ సహకారంతో అట్టహాసంగా ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. కానీ దాని నిర్వహణ గాలికి వదిలేశారు. ఇప్పుడాదారిలో బ్రిడ్జి నిర్మాణం దృష్ట్యా ఆనవాలు లేకుండా పూర్తిగా పెకలించేశారు. అలాగే కాకినాడ బీచ్‌లో సందర్శనకు యుద్ధ విమానాన్ని ఏర్పాటు చేసినా నేటికీ వినియోగంలోకి రాలేదు. ఇలా కుడా 'పేరు గొప్ప...ఊరు దిబ్బ' అన్న చందంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుడా కేవలం గ్రామాలలో బిల్డింగ్ నిర్మాణ ఫీజుల రూపంలో సొమ్ములు వసూలు చేస్తూ ఆదాయాన్ని సమకూర్చుకోవడం తప్ప సరైన అభివృద్ధి ప్రణాళికలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా మాస్టర్ ప్లాన్ తయారు చేసి హడావుడి చేయడం తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి ప్రణాళికలు లేకుండా పోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాకినాడ రూరల్‌లో ఉన్న విలీన గ్రామాలకు ఒరిగిందేమీ లేదనే వాదనలు విన్పిస్తున్నాయి. తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్యపేట, వలస పాకల, వాకలపూడి, గంగనాపల్లికి చెందిన స్వామి నగర్, బీచ్ కాలనీ ప్రాంతాల్లో పంచాయతీలకు పాలక వర్గాలు లేవు. దీంతో ఈ గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోని పరిస్థితి నెలకొంది. ఆర్థిక సంఘం నిధులు రాకపోవడం, కార్పొరేషన్ నిర్వహణ లేకుండా పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విలీన గ్రామాలే కాకుండా తిమ్మాపురం వంటి అభివృద్ధి దిశగా ఉన్న గ్రామాలు సైతం 'కుడా' కోరల్లో చిక్కుకున్నామని పాలక వర్గాలు గగ్గోలు పెడుతున్నాయి. పాలక వర్గాలకు అధికారాలు లేకుండా 'కుడా' అభివృద్ధి నిధులు ఎండమావి చేస్తున్నదన్న విమర్శలు లేకపోలేదు. భవన నిర్మాణాల ద్వారా వస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వం కార్యక్రమాలకు మళ్లిస్తున్నారు. దీని వలన ఇప్పటివరకు 'కుడా' ప్రయోజనాలు ప్రజలకు చేరువ కావడం లేదు.

అనేక సమస్యలు

కాకినాడ నగరంలో ప్రధాన సమస్యలు ప్రజలను అనేకంగా నిత్యం వేధిస్తున్నాయి. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ద్వారా పరిష్కరమవుతాయని పాలకులు, అధికారులు చెబుతున్నారు. అయితే మురుగు నీరు పారుదలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నిధులను కేటాయించాల్సిన బాధ్యత 'కుడా' పై ఉంది. కానీ ఆ దిశగా అడుగులు వేయడం లేదు. ముఖద్వారాల సుందరీకరణ, ఉప్పుటేరు పొడవునా ఫెన్సింగ్ నిర్మాణంతో గ్రీనరీ ఏర్పాటు చేయాల్సి ఉంది. నగరంలోని ప్రధాన సెంటర్లలో ఉన్న దేశ నాయకులు, మహనీయుల విగ్రహాల ఐలాండ్స్ నిర్మాణం మరిచారు. జిల్లా రహదారుల అనుసంధానంలో ఉన్న రోడ్ల నిర్మాణం జరిపించడం లేదు. కుడా రూపేణా కాకినాడ నగరానికి విలీన గ్రామాల పరిధికి ప్రయోజనాలు దక్కడం లేదు. కేవలం పై ఆదాయాలు అందిపుచ్చుకునే గ్రేటర్ సంస్థలుగా తయారయ్యాయన్న విమర్శలు ఉన్నాయి. ఇటు విలీన గ్రామాల్లోనూ, అటు ఆటోనగర్ ఉన్న సర్పవరం వంటి ప్రాంతాల్లోనూ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది. ఇలా పలు సమస్యలు పరిష్కారం కావాలంటే సరైన ప్రణాళికలు రూపొందించాలని, త్వరితగతిన అభివృద్ధి పనులు జరిగేలా పాలకులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

పిఠాపురం పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను చూపాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. స్థానిక రథాలపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి పిజిఆర్ఎస్‌లో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, డిఎల్‌డిఒ కెఎన్‌వి.ప్రసాదరావులతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. దాదాపు 198 అర్జీలు అందగా వాటన్నింటినీ పిజిఆర్ఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తి కరమైన పరిష్కారాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో పిఠాపురం తహశీల్దార్ వేణుగోపాలరావు, మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు, వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. **కాకినాడ** పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, సిపిఒ పి.త్రినాథ్‌లతో కలిసి జెసి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రెయిన్లు, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు సంబంధించి మొత్తం 429 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 7 అర్జీలు వచ్చాయని ఆర్‌డిఒ శ్రీరమణి తెలిపారు. వీటిలో సర్వేకు సంబంధించి 2, వృద్ధుల సమస్యలకు సంబంధించి 2, భూమి అడంగల్‌లో సవరణ నిమిత్తం 1, పెద్దాపురం మున్సిపల్ పార్కు అభివృద్ధి 1, డి-పట్టా కోసం 1 దరఖాస్తు వచ్చాయన్నారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ మాధవరావు, డిటి భానుకుమార్, సిడిపిఒ జి.ఉష, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎంపిడిఒ హిమామహేశ్వరి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ అర్జీకి గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్మికుల బిక్షాటనలో మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు ఈశ్వరరావు

జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల బిక్షాటన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు సోమవారం స్థానికంగా బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లా డుతూ ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. గత 31 రోజులుగా ఉపాధిని కోల్పోయిన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై ప్రభుత్వం, యాజమాన్యం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్పందించి ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి ఆది, ఎం. కాంతారావు, రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, పాల్గొన్నారు.

దరఖాస్తు చేసిన అందరికీ పని

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షతన మండల స్థాయి ఉపాధి సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించవలసిన బాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉపాధి నియమ నిబంధనలు పాటిస్తూ ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఉపాధి పనుల సామాజిక తనిఖీల్లో ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌కు రికార్డుల అవకతవకలపై రూ.19 వేలు జరిమానా విధించారు. అలాగే గోరంట గ్రామానికి సంబంధించి రికార్డుల అవకతవకలపై రూ.95 వేలు రికవరీ చేశారు. అలాగే ఇతర గ్రామాలకు సంబంధించి రూ.39 వేలు రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపీడీ భానుప్రకాష్, ఎపిఒ సుధీర్, ఇఒపిఆర్‌డి రమణ, జెఇ సతీష్ పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉపాధి సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభలో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి పాల్గొని ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. 12 గ్రామాల్లో జరిగిన సామాజిక పనులు, మస్టర్లలో అవకతవకలకు సంబంధించి రూ.53,542 రికవరీ చేయాలన్నారు. కాపవరం, ఉండూరు, పనసపాడు, పండ్రవాడ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.1000 చొప్పున జరిమానా విధించారు. మండల పరిధిలో 2023-24లో 864 పనులను రూ.8.30 కోట్లతో చేపట్టినట్లు ఎపిఒ రాయి ప్రభాకర్ వివరించారు. ఉండూరు గ్రామంలో మినీ గోకులంకు చెందిన రూ.1.15 లక్షల బిల్లు తమకు అందలేదని ప్రజలు పీడీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కాదా హిమామహేశ్వరి, కాకినాడ క్లస్టర్ ఎపిడి వసంత మాధవి, ఎస్ఆర్‌టి సింహాద్రి, డ్వామ మేనేజర్ రాజేష్, ఎపిఒ ఆర్.ప్రభాకర్‌రావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీ సభలో మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి

100 పడకల స్థాయికి పిఠాపురం సిహెచ్‌సి

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి అభివృద్ధి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల సమయంలో నేటి ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎంఎల్‌ఎ పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ 30 పడకలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నెంబర్‌తో ఉత్తర్వులు జారీ చేసింది. ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చించనున్నారు. పెరిగిన ఆసుపత్రి సామర్థ్యానికి అనుగుణంగా 66 మంది అదనపు వైద్య సిబ్బందిని నియమించనున్నారు. ఆదనపు విభాగాలు రానున్నాయి. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి అవ్వడం ద్వార ప్రజలకు మెరుగైన వైద్యవసతులు కల్పనతో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

8వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న శిబిరంలో సామర్లకోట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామరాజు పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలలగా అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు న్యాయమైన కోర్కెలను ఆమోదిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, ఎ.రామకృష్ణ, స్వామి, భాస్కర్, భద్రరావు, సాయికృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె బషీర్, ఎన్.శివ, ఎం.భద్రరావు, రవిచంద్ర కుమార్, సతీష్, సత్తిరాజు, శ్రీను పాల్గొన్నారు.



సమ్మె శిబిరంలో నినదిస్తున్న కార్మికులు

ఇతర ఊళ్లకు వెళ్తే సమాచారం ఇవ్వండి

ప్రజాశక్తి - జగ్గంపేట

క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ఎవరైనా ఇతర ఊర్లుకు వెళితే చుట్టుపక్కల వారితోపాటు, పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ టి.రఘునాథరావు సూచించారు. సోమవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పండుగల సందర్భంగా పిల్లలకు, ఉద్యోగస్తులకు సెలవులు రావడంతో వేరే ప్రాంతాల్లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లడం సాధారణమని, అలా వెళ్లే ముందు ఇంటి చుట్టుపక్కల వారితోపాటు, పోలీస్‌స్టేషన్‌లోనూ సమాచారం ఇవ్వాలన్నారు. అలా చేసినట్లు అయితే తమ సిబ్బందితో రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహిస్తామన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు వారి వద్ద ఉండే బంగారం, నగదును తీసుకెళ్లాలని సూచించారు. అంతేకాకుండా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

'శ్రీ ప్రకాష్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తుని



రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. గత నెల 17న 35వ రామానుజన్ జాతీయ గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్షలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు తుమ్మలపల్లి హారిక (3వ తరగతి), లెక్కల సత్య రోచన్(4వ తరగతి) జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్‌వికె.నరసింహారావు అభినందించారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



ముదునూరికి మొక్కను బహుకరిస్తున్న డాక్టర్ అంజినాయక్


నూతనంగా ప్రారంభించిన దేవర్ష్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు సూచించారు. సోమవారం ప్రత్తి పాడులో ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ విజయ, డాక్టర్ అంజి నాయక్‌లను ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రత్తిపాడు కేంద్రంగా కార్పొరేట్ స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. మురళీరాజును వైద్యులు పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బంకు శ్రీను, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

20న గణిత శాస్త్ర పరీక్ష

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండల వ్యాప్తంగా సోమవారం ఆరు నుంచి పది తరగతుల విద్యార్థులకు జరగాల్సిన గణిత శాస్త్ర పరీక్షను వాయిదా వేసినట్లు ఎంఇఒ నాయుడు వెంకటేశ్వరావు తెలిపారు. గణిత పేపర్ లీకేజీ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గణిత శాస్త్ర పరీక్ష ఈనెల 20వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు.

కార్టూ'నిజం'



ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి



అతిథులతో యూనివర్శిటీ అధ్యాపక బృందం

ఆదిత్య విశ్వ విద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 6 రోజుల పాటు నిర్వహించిన అధ్యాపక నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రో - ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎఐసిటిఇ టీచింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ స్పాన్సర్ చేసిన ఎఐ మరియు ఎంఎల్ ఎంపవర్‌మెంట్ ఇన్ ఎనర్జీ స్టోరేజ్ అండ్ అడ్వాన్స్డ్ రోబోటిక్స్ అనే అంశంపై నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో ప్రముఖ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారని చెప్పారు. తరచు ఇటువంటి శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయులకు ఆయా విభాగాల్లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై అవగాహన కలుగుతుందని, తద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన ఇవ్వడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో డిప్యూటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భీముని వరప్రసాద్, కోఆర్డినేటర్స్ డాక్టర్ పివి.ఏలుమలై, డాక్టర్ సందీప్ కునార్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఇ కృష్ణమూర్తి

తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్

ప్రజాశక్తి - తాళ్లరేవు

అత్యంత తక్కువ ఖర్చుతో ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్‌ను పొందవచ్చునని విద్యుత్ శాఖ డిఇ విష్ణుమూర్తి అన్నారు. సోమవారం స్థానిక సూర్య భాస్కర కళ్యాణ మండపంలో ఇంజరం, తాళ్ళరేవు విద్యుత్ వినియోగదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒక కిలో వాట్ సోలార్ విద్యుత్తు పరికరాలు ఏర్పాటుకు రూ.30 వేలు, రెండు కిలో వాట్లకు రూ.60వేలు, అదనంగా మూడో కిలో వాట్ ఏర్పాటు చేసుకుంటే రూ.18, వేలు మొత్తంగా రూ.78 వేలు అవుతుందన్నారు. ఇందులో ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. ఈ పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు నుంచి రుణ సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు ఇంధన వనరుల కొరత రాకుండా పిఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇ పివి.సుబ్రహ్మణ్యం, ఆర్కా గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి ఆర్‌కె.గంగాధర్, విద్యుత్ శాఖ జూనియర్ ఇంజనీర్ నాగరాజు, ఎల్ఐ అప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించడంపై ఆయా పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు, మండలంలో గల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు నేడు, రేపు మండల పరిషత్ లో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ ఎ.సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - సామర్లకోట

గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కొవ్వూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవ పట్నం గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 11 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎడ్ల శ్రీనివాస్, డిటి కె.పద్మజ, గ్రామ నాయకులు, విఆర్ఒలు పాల్గొన్నారు.

నేడు గ్రామీణాభివృద్ధిపై శిక్షణ

పజాశక్తి - కాజులూరు

గ్రామాల అభివృద్ధిపై సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపిడిఒ జె. రాంబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రణాళికలపై సర్పంచులు, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామాల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

నేరాలు ఘోరాలు



ఉప్పుటేరులోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

శీలవారిపాలెం వద్ద ఉన్న వంతెన పైనుంచి ఉప్పుటేరులోకి సోమవారం ఒక కారు దూసుకుపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండంగి మండలానికి చెందిన స్విఫ్ట్ కారు కాకినాడ వైపు వెళ్తుండగా శిలవారిపాలెం వద్ద ఉన్న వంతెనకు ఇరువైపులా గోడలు లేకపోవడంతో అదుపుతప్పి ఉప్పుటేరులోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారు సురక్షితంగా బయటపడ్డారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఇటుకలు తయారు చేసే మట్టిలో కూరుకుపోయిన ట్రాక్టర్‌ను తీస్తుండగా అదే ట్రాక్టర్ కింద పడి ఇటుక తీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన తాళ్లపూడి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని తిరుగుడు మెట్ట గ్రామానికి చెందిన దుంపల రాజు ఇటుకల బట్టీలో కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం ఎప్పటి లాగే పనికి వెళ్లాడు. బల్లిపాడు, పెద్దేవం గ్రామాల మధ్య ఇటుక మట్టిలో ట్రాక్టర్ కురుకుపోగా దీనిని తీయడానికి ప్రయత్నించాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు అదే డాక్టర్ కింద పడి మరణించాడు. ఘటనా ప్రాంతాన్ని ఎస్ఐ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టిడిపి నాయకులు అన్నమరెడ్డి సత్తిబాబు తదితరులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.

రేబిస్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కుక్క కరవడంతో రేబిస్ వ్యాధికి గురై చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్రేయపురం కుమ్మర వీధికి చెందిన మానేపల్లి దుర్గాప్రసాద్ (37) ఆర్టిసిలో ప్రైవేటు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మూడు నెలల క్రితం రాత్రి సమయంలో తన ఇంటి వద్ద ఉండగా చేతిపై వీధి కుక్క కరవడంతో దుర్గాప్రసాద్ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందాడు. ఈ నెల 14న ఆరోగ్యం సరిగా లేనందున కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేరాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి రాబిస్ వ్యాధి సోకినట్లు గుర్తించారు. పరిస్థితి విసరించడంతో దుర్గాప్రసాద్ చికిత్స పొందుతూ సోమవారం మతి చెందాడు. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు.

పోలీస్ పిజిఆర్ఎస్‌కు 35 అర్జీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 36 అర్జీలు అందాయని ఎస్‌పి ఎన్‌బిఎం.మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడారు. వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. సివిల్ కేసులు, కుటుంబ సమస్యలు, , చీటింగ్ కేసులు, కొట్లాట తదితర కేసులకు సంబంధించి ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.

.కనకదుర్గమ్మ తీర్థానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - కడియం

కడియం నుంచి వీరవరం వెళ్లే రోడ్డులో కనువిందు చేసే నర్సరీల మధ్య ఉన్న శ్రీ కనక దుర్గమ్మ వారి తీర్థ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18న తీర్థ ఉత్సవాలు ప్రారంభమై 22 వరకు కొనసాగుతుంది. 40వ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణం విద్యుత్ అలంకరణలతో తీర్చిదిద్దారు. కడియం మండలంతో పాటు రాజమహేంద్రవరం రూరల్, ఆలమూరు, మండపేట పరిసర మండలాల ప్రజలు ఇక్కడ మొక్కులు తీర్చుకోవడానికి వస్తుంటారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

నేటి నుంచి సుస్థిర అభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం వెలుగు మీటింగ్ హాల్, సచివాలయం-4లో ఎంపిడిఒ ఎం.గోవింద్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 18వరకూ గ్రామాల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ప్రణాళికపై సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయం, మండల సిబబ్బందికి శిక్షణా తరగతులు జరుగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు ఉంటాయని ఎంపిడిఒ తెలిపారు. తప్పని సరిగా ఈ శిక్షణా కార్యక్రమాలకు హాజరవ్వాలన్నారు. జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు.

ఘనంగా విజయ్ దివస్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు ఆధ్వర్యంలో సోమవారం విజయ్ దివస్‌ను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ భారతదేశంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. దేశంలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా హెచ్‌ఎం విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు



పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు తొలిసారిగా సోమవారం యానాంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకౌంట్స్ ఛైర్మన్, ఎమ్మెల్యే కెఎస్‌పి.రమేష్ ఆధ్వర్యంలో ఆడిట్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులతో పాటు అంచనాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పుదుచ్చేరి అసెంబ్లీలోని వివిధ పార్టీలైన ఎన్ఆర్ కాంగ్రెస్, బిజెపి, కాంగ్రెస్, డిఎంకె తదితర పార్టీలకు చెందిన ఎంఎల్ఎలు, స్పీకర్ ఆర్ సెల్వం, డిప్యూటీ స్పీకర్ రాజు వేలు, స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు. ముందుగా కమిటీ సభ్యులను ఆర్ఎఒ మునిస్వామి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బంకుల వద్ద వివరాలు తప్పనిసరి

ప్రజాశక్తి - యానాం

పెట్రోల్ బంకుల్లో పెట్రోలు, డీజిల్ కొట్టే పంపులపై రోజువారీ తనిఖీ వివరాలు తప్పనిసరిగా పొందుపరచాలని తూనికలు కొలతల శాఖ డిప్యూటి తహశీల్దారు గణేషణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు కచ్చితమైన పరిమాణంలో పెట్రోలు, డీజిల్ నింపుతున్నది లేనిది 5 లీటర్లు, 10 లీటర్ల డబ్బాలతో వేసి ప్రతి రోజు పరీక్షించాలన్నారు. ఒక బంకులో తనిఖీ చేసిన సందర్భంగా 10 లీటర్ల పెట్రోల్‌ను పరిశీలించగా తక్కువ పరిమాణం పెట్రోల్ రావడంతో రూ.5 వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు.



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

గొరస-కొమరిగిరి రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కొంతకాలంగా గొరస-కొమరగిరి రోడ్డుకు ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గత వైసిపి పాలనలో రహదారులకు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ రహదారి గుంతలుపడి అద్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రహదారులపై ప్రత్యేక దృష్టి సారించడంతో వాలతిప్ప, సత్తమ్మ తల్లి గుడి సెంటర్ నుంచి కొమరగిరి మీదగా కాకినాడకు వెళ్లే రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏషియన్ ఛాంపియన్ షిప్‌లో రాణించాలి

ఉండ్రాజవరం : నాగసాయి కేశవ్ ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని చివటం గ్రామానికి చెందిన మునుపర్తి నాగసాయికేశవ్ ఇటీవల కోయంబత్తూర్‌లో జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ హాకీలో అండర్ 14 విభాగంలో రాణించాడు. బ్రాంజ్ పతకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం మంత్రి చేతుల మీదుగా కేశవ్‌ను సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల రాష్ట్రం నుంచి భూపేష్ అనే యువకుడు చదరంగంలో మెడల్ సాధించాడన్నారు. ఇటువంటి యువకులను ప్రోత్సహించాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు, సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు వేముల సత్యనారాయణ, కుదప రమేష్, బాలుడి తండ్రి మునుపర్తి రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనుల నిర్వహణ : మంత్రి దుర్గేష్

ఉండ్రాజవరం : కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించాలనే కాంక్షతో, చిత్తశుద్ధితో అన్ని పనులను పూర్తి చేస్తుందన్నారు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం చివటంలో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రూ.1,600 కోట్ల బకాయిలు పెట్టి, ఖజానాను ఖాళీ చేసి వెళ్ళిపోయిందన్నారు. ఆ లోటును పూడ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి చొరవతో త్వరలోనే అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు, టిడిపి మండల అధ్యక్షుడు రామకృష్ణ, ముళ్లపూడి పాండురంగ, ఈడుపుగంటి పాండురంగారావు, గ్రామ పెద్దలు పాల్గన్నారు. తొలుత ఎన్‌టిఆర్, కాటన్ దొర, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిఎంను కలిసిన ఎంఎల్ఎ బత్తుల

కోరుకొండ : పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పరిశీలనకు జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాజనగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ సోమవారం కలిశారు. సిఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు. హెలీపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పోలవరం పర్యటనలో పాల్గొన్నారు.

17 నుంచి 20 వరకూ ఆధార్ క్యాంపులు

గోకవరం : మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో ఈనెల 17 నుంచి 20వరకూ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ ఎం.గోవిందు తెలిపారు. 17న జగన్నాథపురం, గంగంపాలెం సచివాలయాల్లో, 18న గుమ్ముళ్ళదొడ్డి, తిరుమలయపాలెంలో, 20న కృష్ణుని పాలెం, రంప ఎర్రం పాలెంలో జరుగుతాయన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ క్యాంపులు జరుగుతాయన్నారు.

వేట్లపాలెంలో పోలీస్ పికెటింగ్


-కాకినాడ జిజిహెచ్‌లో పోస్టుమార్టం
-గ్రామానికి చేరుకున్న మృతదేహాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన దాడితో పోలీసులు పికిటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే...తమ కుటుంబ సభ్యులను హతమార్చిన వారిని శిక్షించే వరకు పోస్టుమార్టంకు సహకరించేది లేదంటూ కాకినాడ జిజిహెచ్ వద్ద కుటుంబీకులు ఆందోళనకు దిగారు. మధ్యాహ్నం రెండున్నర గంటల వరకూ పోస్టుమార్టంకు ఆదోళన కొనసాగింది. నిందుతులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి శ్రీహరిరాజు మతుల బంధువులకు హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు అంగీకరించారు. దీంతోకారదాల ప్రకాశరావు, కారదాల చంద్రరావు, కారదాల ఏసుబాబు మృతదేహాలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం సోమవారం రాత్రి 8 గంటలకు ఎడిబి రోడ్డు మీదుగా వేట్లపాలెంలోని స్మశాన వాటికకు పోలీసులు తరలించారు. మూడు మృతదేహాలకు కుటుంబీకులు ఖననం చేశారు. మృతులు ముగ్గురు అన్నదమ్ముల సంతానం కావడంతో వేట్లపాలెంలోని వారి గృహాల వద్ద తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. కాగా కాకినాడ సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల నుంచి డిఎస్‌పి శ్రీహరి రాజు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం తనపై 13 మంది మహిళలతో సహా దాడికి పాల్పడ్డారని బాధితులు పేర్కొనగా, ఇప్పటివరకు ఎనిమిది మంది అనుమానితులను సామర్లకోట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

పిజిడిఎంలో దేవులపల్లికి బంగారు పతకం

ప్రజాశక్తి - పెద్దాపురం



తెలంగాణ రాష్ట్రంలో విద్య నభ్యసిస్తున్న పెద్దాపురం వాసి దేవులపల్లి సాయి వెంకటశాస్త్రి పిజిడిఎంలో బంగారు పతకం సాధించాడు. పెద్దాపురం రామారావు పేటకు చెందిన న్యాయవాది దేవులపల్లి వెంకట శాస్త్రి మనుమడు, దేవులపల్లి ప్రకాశరావు, ఉమాదేవి దంపతుల కుమారుడైన సాయి వెంకటశాస్త్రి హైదరాబాదులో విద్యనభ్యసిస్తున్నాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమో ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సులో 2024 బ్యాచ్‌కు చెందిన సాయి వెంకటశాస్త్రి హైదరాబాద్‌లో జరిగిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (ఐపిఇ)లో బంగారు పతకాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు సాయి వెంకటశాస్త్రిని అభినందించారు.

డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని 30వ వార్డు పరిధిలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా డ్రెయినేజి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఐద్వా ఆధ్వర్యంలో కోరారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ సగిలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు కె.మణి, నాగు మాట్లాడుతూ ఎన్నికల ముందు డ్రెయినేజీ నిర్మాణాన్ని ప్రారంభించారని, అయితే ఆ నిర్మాణాన్ని సగంలో వదిలివేశారని తెలిపారు. దీనిపై మున్సిపల్ అధికారులకు పలు దఫాలుగా వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

17, 18 తేదీల్లో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఈ నెల 17, 18 తేదీల్లో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికరణపై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె.స్వప్న సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.

18న హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయ హుండీలను ఈనెల 18న తెరిసి ఆదాయాన్ని లెక్కించనున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన అధికారులు, పోలీసులు, బ్యాంకు సిబ్బంది సమక్షంలో హుండీలు తెరిచి లెక్కింపు జరుపుతారన్నారు.



సాయం అందిస్తున్న జనసేన కార్యకర్తలు

బాధిత కుటుంబానికి రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

జనసేన కార్యకర్త చింతల పెదరాజబాబు కుటుం బానికి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని జనసేన కార్యకర్తలు అందించారు. మండలంలోని గిరిజన తండా బాపన్నధారకు చెందిన పెద రాజబాబు ఇటీ వల మృతి చెందాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న జనసేన మండల ఉపాధ్యాక్షుడు శీరం.శ్రీను ఇతర జనసేన కార్యకర్తల నుంచి సేకరించిన రూ.20 వేలను సోమవారం పెద రాజబాబు కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా శీరం శ్రీను మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పెద రాజబాబు పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పిన శ్రీను, పిల్లా శ్రీను, కోసూరి శివ, పోలిశెట్టి ఈశ్వరరెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలికి ప్రజా సంఘాలు నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం సుంకరపాలెం పంచాయతీ పరిధిలోని బాబానగర్‌కు చెందిన జొన్నలగడ్డ మంగమ్మ(102) ఇటీవల మరణించారు. ఆమె చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబురావు, సుంకరపాలెం ఎంపిటిసి సభ్యులు గుత్తుల శ్రీనివాస్ సోమవారం నివాళులు అర్పించారు. ఆమె మనవడు విశ్వజన కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు కుటుంబానికి వీరు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిన్నారి హేమాక్షికి మంత్రి అభినందన

ప్రజాశక్తి- కడియం



హేమాక్షిని అభినందిస్తున్న మంత్రి దుర్గేష్

నృత్య మయూఖ పురస్కార గ్రహీత, కూచిపూడి కళాకారిణి దూడల హేమాక్షిని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. రాజ మహేంద్ర వరంలో జరిగిన సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ఇంద్రధనస్సు వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మంత్రికి కూచిపూడి నత్యంతో స్వాగతం పలికిన హేమక్షి అభినయాన్ని మంత్రి మెచ్చారు. కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె అయిన హేమాక్షీ తన 4వ ఏటనే నృత్య కళలో ప్రవేశించింది. శ్రీశైలం, ద్రాక్షారామం, అంతర్వేది వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రదర్శనలిచ్చింది. ప్రసుత్తం హేమాక్షి 9వ తరగతి చదువుతోంది.

అవసరం మేరకే విద్యుత్‌ను వినియోగించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

అవసరం మేరకు మాత్రమే విద్యుత్‌ను వినియోగించాలని విద్యుత్ శాఖ ఎడి వి.రవిశంకర్, ఎఇ డి.శ్రీనివాస్ అన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20 వరకు జరుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గోపాలపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక యూనిట్ పొదుపు రెండు యూనిట్లు ఉత్పత్తికి సమానమన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను వాడుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు సోలార్ ఇంధన పథకాన్ని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. స్టార్ రేటెడ్ ఉపకరణాలను వినియోగించాలని తెలిపారు. ఎల్ఇడి బల్బులను వినియోగించడం వల్ల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఇంధన పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. పోటీల్లో విజేతలకు ముగింపు రోజున బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.సోమశేఖర్, ఉపాధ్యాయులు బెనర్జీ, లక్ష్మీకుమారి, రిజ్వాన్, ఎలక్ట్రికల్ లైన్‌మేన్ చింతలపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాస రచన పోటీలను పర్యవేక్షిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

చాగల్లు : మండలంలో డిసెంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా చాగల్లు జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామని విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ ఎం.కృష్ణనాయక్, జెఇ జె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సలో బిఎంపిల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు ప్రాథమిక చికిత్స అందించడంలో బిఎంపిల పాత్ర కీలకమైనదని కాకినాడ అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు అన్నారు. స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ కళ్యాణమండపంలో సోమవారం బిఎంపిల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందించే బిఎంపిలు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.రాజు గోపికృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజలు ఒత్తిడికి గురి కావడంతో మానసిక సమస్యలు అధికమయ్యాయని అన్నారు. సంఘం రాష్ట్ర నాయకులు వివి.కృష్ణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సిరికి శ్రీను, ఉపాధ్యక్షుడు ఎం.రామ్‌లక్ష్మణరావు, పదిలం బెన్నిబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్యామ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు లక్ష్మణచారి, బర్రె నరసింహమూర్తి షేక్ ఆశిక్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనులకు భూమిపూజ

తాళ్లరేవు : జార్జిపేట, సుంకరపాలెం పంచాయతీల్లో మండల పరిషత్ నిధులు రూ.14 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఎంపిపి రాయుడు సునీత సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జార్జిపేట పంచాయతీలోని ఎంఎల్‌కె నగర్‌లో రూ.6 లక్షలతో డ్రెయినేజీని, సుంకరపాలెం పంచాయతీలో రూ. 8 లక్షలతో 4 సిసి రోడ్డులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుంకరపాలెం సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టి.నాగేశ్వర రావు, జార్జిపేట సర్పంచ్ జి.సత్య వేణి, నాయకులు వి.భాస్కరరాజు, ఎం.రాంబాబు, మాజీ సర్పంచ్ కడలి శ్రీనివాస్, కూనపురెడ్డి బుజ్జి, పంచాయతీ కార్యదర్శి జ్యోతిసుధ, సుంకర పాలెం పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.